క్లుప్తంగా

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



ఫ్రెషర్స్ డే వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మినా మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రథమ సంవత్సర విద్యార్థినుల ఫ్రెషర్స్‌డే వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు నిర్దిష్ట ప్రణాళికతో విద్యను అభ్యసించి గొప్ప పౌరులుగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, వ్యక్తిగత నిపుణులు సుమన్ బోక్రె, కళాశాల డైరెక్టర్ షహలాబుతుల్, ఎజాజ్, వాని, మగ్దూం, చావుష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి



పెద్దవూర : తుమ్మచెట్టు వద్ద గణేశ్ విగ్రహానికి పూజలు చేస్తున్న ఎస్‌ఐ వీరబాబు

పెద్దవూర : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్‌ఐ వీరబాబు అన్నారు. సోమవారం మండలంలోని తుమ్మచెట్టు వద్ద దుకాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. నిత్యం డ్యూటీల వారిగా మంటపాల వద్ద రాత్రిపగలనక కాపాలా ఉండాలని పేర్కొన్నారు. డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, నిమజ్జనాలను డప్పువాయిద్యాలతో ఊరేగింపు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సల్ల హన్మంతరెడ్డి, బాసు నాయక్, ముదిరెడ్డి బ్రహ్మారెడ్డి, రమేష్, నాగరాజు, శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేత



విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న అధికారులు

డిండి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు యూత్ ఫర్ సేవా వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా స్కూల్ బ్యాగులతో పాటు పెన్నులు, పెన్సిళ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిరుపేద విద్యార్థులను ఆదుకునేందుకు వివిధ రకాల సేవలందిస్తున్న యూత్ ఫర్ సేవా సంస్థ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ. రాజు, ఎంపీడీఓ డానియల్, బీజేపీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణ, మాజీ ఎంపీటీసీ ఏటి.రాధిక, శ్రీశైలం, ఆంజనేయులు, శ్రీనివాసాచారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దాతల సేవలు అభినందనీయం



విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న ఎంఈఓ తరి రాము

పెద్దవూర : నిరుపేదలు చదువుకునే మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి తరి రాములు అన్నారు. సోమవారం మండలంలోని పిన్నవూర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన తేరా వెంకట్‌రెడ్డి రూ.10వేలతో ఉచితంగా అందించిన స్కూల్ బ్యాగులు, పెన్నులు, నోటు పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుకు పేదరికం అడ్డుకాదని, చదువుతో ఏదైనా సాధించవచ్చునని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం దాత వెంకట్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గోలి కృష్ణయ్య, కోటేష్, సీఆర్‌పీ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కవి కాళోజీ నారాయణరావుకు నివాళి

దేవరకొండ : తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు ఆశయ సాధనకు కృషి చేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆయన నివాసంలో కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, చింతపల్లి సుభాష్, శ్రీనివాస్‌గౌడ్, గాజుల రాజేష్, వేముల రాజు, మోహనకృష్ణ, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులున్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాళోజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజు, శంకర్, తదితరులున్నారు.

మిర్యాలగూడ : మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా కవి కాళోజీ నారాయణ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో డీటీ హాజీ, యూసుఫ్,జమాల్, హారిక, సంపత్, అమీర్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు 110వ జయంతిని సోమవారం దామరచర్ల మండలం జప్తివీరప్పగూడెం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శిరీష, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, జలరాం, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..

ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహేష్, శ్రీనివాస్‌యాదవ్, రవినాయక్, మహేష్‌నాయుడు, కిరణ్, దేవకి, సాయి, భీమ్లానాయక్, విష్ణు, ఫయాజ్, శైలేందర్ పాల్గొన్నారు.



దేవరకొండ : కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న రవీంద్రకుమార్



హాలియా : మున్సిపాలిటీ కార్యాలయంలో..

కాళోజీ సేవలు మరవలేనివి

హాలియా : ప్రముఖ ప్రజాకవి కాళోజీ నారాయణరావు సమాజానికి అందించిన సేవలు మరవలేనివని హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమనరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హాలియా పురపాలిక కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, కౌన్సిలర్ ప్రసాద్‌నాయక్, నాయకులు తక్కెళ్లపల్లి సైదులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



డిండి: తహసీల్దార్ కార్యాలయంలో..



మిర్యాలగూడ : నివాళులర్పిస్తున్న సబ్ కలెక్టర్

ఉద్యమ కెరటం కాళోజీ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, జార్జి, సరోజినిదేవి, గౌసియా, పాల్గొన్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను అధికారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ కుమారి, సూపరింటెండెంట్ దయాకర్ రెడ్డి, ఎంపీఓ సుదీర్ కుమార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిండి : కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో అధికారులు కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ డానియల్, డిప్యూటీ తహసీల్దార్ రాగ్యానాయక్, సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆర్‌ఐ.శ్యామ్ నాయక్, మేకల కాశన్న, బొడ్డుపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భాషా దినోత్సవం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేశ్వర్ రావు ఉన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

కాళోజీ నారాయణరావు జయంతిని కొండమల్లేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, పాల్గొన్నారు.



మిర్యాలగూడ : కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జప్తివీరప్పగూడెం ఉపాధ్యాయులు



మిర్యాలగూడ : కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్‌వీ నాయకులు



త్రిపురారం : కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ



కొండమల్లేపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..



తిరుమలగిరి(సాగర్): జెడ్పీ హెచ్‌ఎస్‌లో..

సంగం డెయిరీపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మిర్యాలగూడ : మండలంలోని తుంగపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సంగం డెయిరీ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ప్లాంటు ఏర్పాటు చేస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ సోమవారం నల్లగొండలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌నగర్ గ్రామస్తులు మాట్లాడుతూ శ్రీనివాస్‌నగర్ పరిసర ప్రాంతంలో వీటీ డెయిరీ సంస్థ గతంలో 50వేల లీటర్ల పాల ఉత్పత్తికి సంబంధించి అనుమతులు చేపట్టి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించిందని ఆరోపించారు. ఇటీవల ప్రారంభించిన సంగం డెయిరీ ఇప్పటికే రెడ్ జోన్ లోఉన్నప్పటికీ డైరీ కాలుష్య నివారణ బోర్డు నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా ఫ్యాక్టరీ ఉత్పత్తి సామర్థ్యాన్ని 50వేల నుంచి 2.5లక్షల లీటర్లకు పెంచే విధంగా విస్తరణ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దీంతో పరిసర ప్రాంతాలు కాలుష్య బారిన పడే ప్రమాదం ఉన్నందున అధికారులు స్పందించి సంగం డెయిరీపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఫొటో గ్రాఫర్ రవికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు

హాలియా : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నిడమనూరు మండలంలోని వెంగన్నగూడెం గ్రామానికి చెందిన ఫొటో గ్రాఫర్ రవి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి అనుముల మండల ఫొటో గ్రాఫర్ సంఘం నాయకులు సోమవారం బాధితుడు రవిని పరామర్శించారు. ఉమ్మడి అనుముల మండలం ఫొటో గ్రాఫర్స్ సంఘం తరపున ఫొటో గ్రాఫర్ మిత్రుల ద్వారా సేకరించిన రూ. 20,800ల విరాళాలను ఆ సంఘం జిల్లా గౌరవ సలహాదారు చవ్వా వెంకట్ రెడ్డి, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పసుపులేటి కృష్ణలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్స్ సంఘం అనుముల మండల కోశాధికారి లింగాల సైదులు, నిడమనూరు మండల అధ్యక్షుడు నక్క జానయ్య, శంకర్ తదితరులు ఉన్నారు.

డిండి : మండల కేంద్రానికి చెందిన ఆరెకంటి నర్సింహ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ×డిండి యువత చేయూత× ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, ఏటి.కృష్ణ, శ్రీనువాసులు, బాల య్య, రామకృష్ణ, సాయిలు, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలి

● దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : గ్రామాల అభివృద్ధికి అధికారులు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. రానున్న ఐదేళ్లలో నియోజకవర్గ వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ రామచంద్రారెడ్డి, డీఈలు లింగారెడ్డి, జీవన్‌సింగ్, ఆర్‌అండ్‌బీ, ట్రైబల్ వెల్ఫేర్ డీఈలు భాస్కర్, సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నల్లగొండ రూరల్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ మండల పరిధిలోని అన్నారెడ్డి గూడెంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల కాలేజీలో నిర్వహించిన మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆకాంక్షను, ఆశయాలను నెరవేర్చుతూ ఖంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కోరారు. యువకులు మత్తు పదార్థాలకు బానిసగా మారితే వారి భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. గంజాయి, డ్రగ్స్ క్రయ విక్రయాల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేష్, రూరల్ ఎస్‌ఐ సైదాబాబు, పాల్గొన్నారు.

కృష్ణానది వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంపీడీఓ, తహసీల్దార్, ఎస్‌ఐలు

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి గ్రామ సమీపంలోని కృష్ణానది వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను సోమవారం తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీడీఓ కరుణాకర్ రావు, ఎస్‌ఐ శేఖర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణానది ఉధృతంగా ప్రవహిస్తునందునా నిమజ్జనానికి చిన్న పిల్లలను తీసుకురావద్దని ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. నిమజ్జనాకి కావాల్సిన విద్యుత్ ఏర్పాటు చేశామన్నారు. అనంతరం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని అంకాలమ్మ గుడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుడి పదో వార్షికోత్సవం సందర్భంగా వర్తక వ్యాపారులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారి వెంట ఆర్‌ఐ శ్యాం, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులున్నారు.

షెడ్యూల్ ప్రకారం కథల పుస్తకాలను చదివించాలి

మిర్యాలగూడ టౌన్ : షెడ్యూల్ ప్రకారం కథల పుస్తకాలను పిల్లలతో చదివించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్.వాణి అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం చిల్లాపురం సెక్టార్ పరిధిలోని కూరియాతండా అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కథలకు అనుగుణంగా హావభావాలతో వాయిస్ మాడ్యులేషన్‌లతో బిగ్గరగా కథలు చదివి వినిపించారు. అదే విధంగా కిశోర బాలికలకు రక్తహీనత, పౌష్టికాహార ప్రాముఖ్యత, వ్యక్తిగత శుభ్రత తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచరు నీలావతి, హెల్పర్ హచ్చిలతో పాటు బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.



మిర్యాలగూడటౌన్: మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఆర్. వాణి

పౌష్టికాహారంపై అవగాహన

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు పోషకాహారంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అనంతరం రక్తహీనత, శుభ్రత తదితర అంశాలపై వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు నారాయణమ్మ, శోభ, రమాదేవి, మణెమ్మ, రేణుక, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనం అమలు చేయాలి

నల్లగొండ టౌన్: ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం రెగ్యులర్ చేసి నెలకు రూ.26వేల కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ప్రజావాణిలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆశాలకు బీఎల్‌వోల డ్యూటీలు రద్దు చేయాలని విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం నాయకులు దండంపల్లి సత్తయ్య, తవిటి వెంకటమ్మ, పోలే సత్యనారాయణ, పార్వతమ్మ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



తిరుమలగిరి : నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

హాలియా : పట్టణంలోని మున్నూరుకాపు సంఘం నాయకులు గోపిశెట్టి సైదులు తండ్రి గోపిశెట్టి సత్యనారాయణ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి సోమవారం పట్టణంలోని మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గోపిశెట్టి సత్యనారాయణ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్, బీఆర్‌ఎస్ హాలియా పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీష్‌రెడ్డి, సీకే యూత్ అధ్యక్షుడు బండి రమేష్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే భగత్ పరామర్శ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎన్‌ఆర్‌ఐ కొంపల్లి శ్రీనివాస్ సోదరుడు బొలిగొర్ల శ్రీరాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం గ్రామంలో నిర్వహించిన దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, నాయకులు కొండలు, చవ్వా నాసర్‌రెడ్డి, శాగం కోటిరెడ్డి, నడ్డి బాలరాజు యాదవ్, నరేష్, రామాంజి, సైదులు, నాగయ్య, మొగలయ్య తదితరులు ఉన్నారు. అలాగే మండలంలోని గర్కనటేతండాకు చెందిన బాణావత్ సరిత విద్యుదాఘాతానికి గురై మృతి చెందడంతో ఆమె మృతదేహంపై ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట అల్లి పెద్దిరాజు, దేశబాలు, బిచ్యా నాయక్, రంగసాయి, స్వామి, కి షోర్, రవీంద్ర చారి, సతీష్‌గౌడ్, లాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 58శాతం పూర్తి

● సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్

మిర్యాలగూడ : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటి సర్వే 58శాతం పూర్తయిందని సబ్‌కలెక్టర్ అమిత్‌నారాయణ్ అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. అదేవిధంగా ఇటీవల ఎడతెరపి లేకుండా కురిసిన వర్షం కారణంగా సుమారు రెండు ఇళ్లు పూర్తిగా ధ్వంసం కాగా 3ఇళ్లు పాక్షికంగా కూలిపోయాయని, 51గుడిసెలు పడిపోయాయని, ఒక ఆవు చనిపోయిందన్నారు. వాటికి పరిహారం అందించేందుకు పంచనామా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వానికి నష్టం అంచనా నివేదిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గణేష్ నిమజ్జనం కోసం వచ్చే భక్తుల భద్రత కారణాల దృష్ట్యా నిమజ్జన స్థలాన్ని గతంలో ప్రకటించిన ఫైలాన్ కాలనీ కొత్త బ్రిడ్జి నుంచి కాకుండా సమ్మక్క సారక్క పుష్కరఘాట్ వద్దకు మార్చినట్లు, అదే విధంగా వాడపల్లి పాత బ్రిడ్జి వద్ద పైన, 14వ మైలురాయి అలీనగర్ వద్ద నిమజ్జనం చేసుకోవాలన్నారు. భక్తులు పోలీసు, రెవెన్యూ అధికారుల సూచనలు పాటించాలన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలని వినతి

మిర్యాలగూడ : నియోజకవర్గంలో నెలకొన్న భూరికార్డులు, భూసమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో పలువురు రైతుల భూముల వివరాలు రికార్డు పరంగా సక్రమంగా ఉన్నా రైతులకు ఎటువంటి సమాచారం లేకుండా వారి ఖాతాను, భూములను రికార్డుల నుంచి తొలగించినట్లు తెలిపారు. దీంతో గిరిజన రైతులు అయోమయానికి గురవుతున్నారని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్‌నాయక్, ఠాగూర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

సబ్ కలెక్టర్‌కు సన్మానం

నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్‌ను సోమవారం మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే రైస్ ఇండస్ట్రీస్ పేరు గాంచిందని పట్టణ పరిసర ప్రాంతాల్లో రైస్ మిల్లుల ద్వారా ధాన్యం సేకరణ, లేవి కస్టం మిల్లింగ్ తదితర మిల్లర్లకు సంబంధించిన వివరాలను సబ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ప్రధాన కార్యదర్శి వెంకటరమణచౌదరి, శ్రీనివాస్, తదతరులు ఉన్నారు.



మిర్యాలగూడ : సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

సబ్ కలెక్టర్‌కు క్రైస్తవుల వినతి

మిర్యాలగూడ టౌన్ : నియోజకవర్గంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం అసెంబ్లీ నియోజకవర్గ క్రిష్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్‌కు వినతి పత్రం అందజేశారు. ముందుగా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో అధ్యక్షుడు కాంతయ్య, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, ముఖ్య సలహాదారులు సీహెచ్ సాల్మన్, ఉపాధ్యక్షులు రోశయ్య, ప్రసాద్, చార్లెస్, బెంజిమన్‌చ, సీహెచ్ హాంద్రీ, ఇజ్రాయిల్, మనోజ్ పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..రాకపోకలకు ఇబ్బందులు



డైవర్షన్ రోడ్డుపై నుంచి స్కూల్ బస్సు వెళ్లలేకపోవడంతో నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులు

త్రిపురారం : మండల కేంద్రం నుంచి కుక్కడం వరకు వెళ్లే రహదారిలో బాబుసాయి పేట వద్ద కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పక్క నుంచి ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోయింది. కానీ ఇప్పటి వరకు ఆ రోడ్డుపై బలంగా మట్టి పోయాల్సి ఉండగా సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోకుండా ఉన్న మట్టితోనే సర్దిపెడుతున్నాడు. సోమవారం పాఠశాలకు వెళ్లే బస్సు ఆ రోడ్డు పై నుంచి వెళ్లలేకపోయింది. దీంతో విద్యార్థులు ఆ డైవర్షన్ రోడ్డుపై నుంచి బురదలో నడుచుకుంటూ వెళ్లారు. తరచుగా బురదలో ఇరుక్కొని ద్విచక్ర వాహనాలకు ప్రమాదాలు జరిగిన ఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైన డైవర్షన్ రోడ్డుపై పొడి మట్టిని పోసి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.